# జనవాహిని

ఎడిటర్: పెద్ది సౌమ్య పబ్లిషర్ : తెలంగాణ మంగళవారం 09-7-2024 సంపుటి :1 సంచిక :11 పేజీలు : 8 వెల : 5-00


## పిఠాపురం, భీమవరం నియోజక వర్గాల్లో

### వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక



4లో

## నేటినుంచి సిఎం రేవంత్ జిల్లాల పర్యటన

నేడు సొంత జిల్లాలో పలు కార్యక్రమాలకు హాజరు



2లో





యుద్ధప్రాతిపదికన

# స్కిల్ యూనివర్సిటీ

మిగతా 2లో

- అసెంబ్లీ సమావేశాలకు ముందే ఏర్పాటు
- ఐఎస్‌బి తరహాలో బోర్డు ఏర్పాటుకు చర్యలు
- విద్యారంగ, పారిశ్రామిక ప్రముఖలలకు సూచన
- ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ సందర్శించిన సిఎం రేవంత్

హైదరాబాద్,జూలై8: **జనవాహిని**

రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు జరగాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశిం చారు. ఈ నెలాఖరున జరిగే అసెంబ్లీ సమావేశాలకు ముందే జులై 23 లోపు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన స్పష్టమైన ప్రతిపాదనలతో నివేదిక సమర్పించాలని పరిశ్రమల శాఖ, విద్యా శాఖ అధికారులతో పాటు పారిశ్రామిక రంగ ప్రముఖులకు సీఎం సూచించారు. వాటిని పరిశీలించి ఇరవై నాలుగు గంటల్లో ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించారు.చెందిన పారిశ్రామిక ప్రముఖులతో ముఖ్యమంత్రి సోమవారం



### వైఎస్ చేసిన అభివృద్ధే.. నేడుతెలంగాణకు బాటలు

రాహుల్ ని ప్రధానిని చేయడమే వైఎస్సార్ ఆకాంక్ష

రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి



## మట్టి వినాయకులనే పూజించండి

- ప్లాస్టిక్‌ను దగ్గరకు రానీయకండి
- ఆలయాల్లో ఆకుల్లో ప్రసాదాలు ఇవ్వాలి
- పిఠాపురం ఆలయాల నుంచి మొదలు పెట్టండి
- అధికారులకు డిప్యూటీ సిఎం పవన్ సూచన

వివరాలు 2లో

## రెండుసార్లు మంత్రిగా ప్రమాణం

పొరపాటును సరిదిద్దే క్రమంలో మరో పొరపాటు

మధ్యప్రదేశ్‌లో అనూహ్య ఘటన




వివరాలు 2లో

## నీట్ పేపర్ లీక్

ఎంతమందికి చేరింది

- పేపర్ లీకైనట్లు స్పష్టమవుతున్నందున ఇది తేలాలి
- ఎలా లీక్ అయ్యిందో కూడా తేల్చాలి
- దర్యాప్తు నివేదికను సమర్పించాలని ఆదేశాలు
- నీట్ లీక్‌పై సుప్రం ధర్మాసనం విచారణ..వాయిదా



2లో

## రష్యా చేరుకున్న ప్రధాని మోడీకి ఘన స్వాగతం

ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక చర్చలకు మోడీ యత్నం

మాస్కో,జూలై8 **జనవాహిని**

ప్రధాని మోదీ రెండు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం రష్యాకి చేరుకున్నారు. రష్యా రాజధాని మాస్కోలో ప్రధాని విమానం ల్యాండ్ కాగానే అక్కడి అధికారులు మోదీకి రెడ్ కార్పెట్ వేసి సాదర స్వాగతం తెలిపారు. దాండియా, గర్భా నృత్యాలతో రష్యా అధికారులు ఆయనకు స్వాగతం చెప్పారు.

మోదీ కోసం, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇవాళ రాత్రి ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ పర్యటనలో భారత్, రష్యాల మధ్య పలు ముఖ్యమైన ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉంది.



## పీర్‌ఆదిగూడ నిర్మాణాల కూల్చివేత అక్రమం

- అన్ని అనుమతులు తీసుకున్నాక కూల్చివేస్తారా
- మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దురాగతమే ఇది
- మండిపడ్డ బిఆర్ఎస వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్,జూలై8 **జనవాహిని**

పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలోని సర్వే నంబర్ 1లో ఉన్న భారీ నిర్మాణాలను సోమవారం ఉదయం అధికారులు కూల్చివేసిన ఘట నపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మీ కాంగ్రెస్ నాయకులు అమ్మిన,



మిగతా 2లో

## విజయవాడలో రాకెట్ కిడ్నీ కలకలం

30 లక్షలు ఇస్తామంటూ యువకుడికి మోసం



మిగతా 2లో

విజయవాడ,జూలై8 **జనవాహిని**

విజయవాడలో కిడ్నీ రాకెట్ కలకలం సృష్టించింది. కిడ్నీ దానం చేస్తే 30 లక్షలు ఇస్తామని ఆశచూపి గుంటూరుకు చెందిన వ్యక్తిని ఓ ముఠా మోసం చేసింది. ఆపరేషన్ చేయించి కిడ్నీ తీసుకున్నాక.. డబ్బులు ఇచ్చేది లేదంటూ బెదిరించింది. దీంతో బాధితుడు గుంటూరు

## నేటినుంచి సిఎం రేవంత్ జిల్లాల పర్యటన

హైదరాబాద్,జూలై8 తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం నుంచి జిల్లాల పర్యటన చేపట్టనున్నారు. ఇందులో భాగంగా తన సొంత జిల్లా మహబూబ్‌నగర్‌లో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. జిల్లా కలెక్టరేట్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొననున్నారు. అనంతరం ఉమ్మడి జిల్లా ప్రముఖులతో సీఎం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయల్దేరనున్నారు. మ. 12.45 గంటలకు మహబూబ్‌నగర్ చేరుకుంటారు. మ. 12.45 నుంచి ఒంటి గంట వరకు కలెక్టరేట్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఉమ్మడి జిల్లా ప్రముఖులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించనున్నారు. వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 1.15 నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు కలెక్టరేట్‌లో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో అభివృద్ధిపై సమీక్షా నిర్వహించనున్నారు. సాయంత్రం 5 గంటల నుంచి 5.45 వరకు భూత్పూర్ రోడ్డులోని ఏఎస్ఎన్ కన్వెన్షన్ హాల్‌లో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులతో సమావేశం కానున్నారు. సాయంత్రం 6 గంటలకు మహబూబ్‌నగర్ నుంచి తిరిగి హైదరాబాద్‌కు బయల్దేరుతారు.

## రెండుసార్లు మంత్రిగా ప్రమాణం



భోపాల్,జూలై8 ఒక ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీ ఒక్కసారి ప్రమాణ స్వీకారం చేసి రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారు. సర్వ సాధారణమైన ఈ పక్రియ మధ్యప్రదేశ్‌లో అసాధారణ రీతిలో జరిగింది. ఒక ఎమ్మెల్యే 15 నిమిషాల వ్యవధిలో రెండుసార్లు మంత్రిగా ప్రమాణం చేశారు. విచిత్రమైన ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి ఇటీవలే అధికార బీజేపీలో చేరిన ఎమ్మెల్యే రాంనివాస్ రావత్.. సీఎం మోహన్ యాదవ్ మంత్రివర్గంలో చోటుదక్కించుకున్నారు. ఈ మేరకు సోమవారం ఉదయం మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. అయితే ప్రమాణస్వీకారంలో అత్యంత నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. రొటీన్‌గా జరగాల్సిన ఈ పక్రియ అసాధారణంగా జరిగింది. రాష్ట్ర మంత్రిగా ఎమ్మెల్యే రాంనివాస్ రావత్ చేత రాజ్‌భవన్‌లో గవర్నర్ మంగూభాయ్ సీ పటేల్ ఉదయం 9 గంటలకు ప్రమాణస్వీకారం చేయించారు.

## నీట్ పేపర్ లీక్ ఎంతమందికి చేరింది

న్యూఢిల్లీ,జూలై8: దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన నీట్ యూజీ 2024 పరీక్ష అక్రమాల వ్యవహారంపై సుప్రీంకోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ పరీక్షలో పేపర్ లీకైన మాట వాస్తవమేనని కోర్టు స్పష్టం చేసింది. అయితే ఎక్కడ ఎలా లీకైందీ, ఎంతమందికి చేరిందన్నది కూడా తెలుసుకోవాల్సి ఉందన్నారు. లీకైన ప్రశ్నపత్రం సోషల్‌మీడియాలో వ్యాప్తి చేశారని తెలిసినా మళ్లీ పరీక్ష నిర్వహించాలని చెబుతాం. కానీ, రీ-టెస్ట్‌కు ఆదేశించే ముందు.. లీకైన పేపర్ ఎంతమందికి చేరిందో తేలాల్సి ఉందని సుప్రీం ధర్మాసనం తెలిపింది. ఇది 23లక్షల మందితో జీవితాలతో ముడిపడిన అంశం అయినందున.. 'నీట్ రీటెస్ట్'ను తాము చివరి అవకాశంగా పరిగణిస్తామని వెల్లడించింది. నీట్ యూజీ ప్రశ్నపత్రం లీకైందని, అవకతవకలు, అక్రమాలు జరిగాయని, పరీక్షను రద్దు చేయాలని సుప్రీం కోర్టులో మొత్తం 38 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. నీట్ ప్రశ్నపత్రం లీకైంది అన్న విషయం స్పష్టమైంది. పరీక్ష పవిత్రతను దెబ్బతీశారని రుజువైనా లేదా నేరం చేసిన వారిని గుర్తించలేకపోయినా మేం నీట్ రీ-టెస్ట్‌కు ఆదేశిస్తాం.

## రైతుభరోసాపై యజమాని, కౌలుదారు ముందే మాట్లాడుకోవాలి

### - మంత్రి తుమ్మల కామెంట్స్



ఖమ్మం: తెలంగాణలో పంట వేసే రైతులకే రైతు భరోసా ఇవ్వాలనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరిక అని చెప్పుకొచ్చారు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.అలాగే, రాష్ట్రంలో పంట రుణ మాఫీ తర్వాతే రైతు భరోసా ప్రారంభిస్తామని క్లారిటీ ఇచ్చారు.కాగా, ఖమ్మంలోని వేంసూరులో తుమ్మల మీడియాతో మాట్లాడుతూ..'సహకార స్ఫూర్తితో వచ్చిన సహకార సంఘాలు రైతులకు ఉపయోగపడటం లేదనే భావన ఉంది. సహకార బ్యాంక్‌లో రుణాలు తీసుకున్న వారికి మాత్రమే మెంబర్‌షిప్ ఉండాలి. ఓట్ల కోసం మెంబర్‌షిప్ ఇవ్వకూడదు. రైతులందరికీ రుణాలు ఇవ్వాలి. రైతులకు కావల్సిన అన్నింటినీ రివైజ్డ్ చేసి వడ్డీ లేని రుణాలు వచ్చేలా ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.

## వైఎస్ చేసిన అభివృద్ధే.. నేడు తెలంగాణకు బాటలు

హైదరాబాద్,జూలై8 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా గాంధీభవన్ లో వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ భట్టి విక్రమార్క పాల్గొని.. వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి.. నివాళులు అర్పించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. నాడు వైఎస్ రాజశేఖర్ చేసిన అభివృద్ధే.. నేడు తెలంగాణకు బాటలు వేసిందన్నారు. నాడు చేవెళ్ల నుంచి ఇచ్ఛాపురం వరకూ వైఎస్సార్ చేసిన పాదయాత్ర.. 2004లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొస్తే.. ఈనాడు అదే స్ఫూర్తితో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకూ రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారని పేర్కొన్నారు.

# మట్టి వినాయకులనే పూజించండి

అమరావతి,జూలై8
మరికొన్ని రోజుల్లో వినాయక చవితి పండగ రానున్న నేప థ్యంలో వేడుకల్ని పర్యావరణహితంగా చేసుక వాలని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రజలకు పిలుపునిచ్చారు. వినాయక చవితి రోజున మట్టి వినాయకుడినే పూజించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు పవన్ ఆదేశించారు. పిఠాపురంలో మట్టి వినాయకుడి విగ్రహా లతోనే పూజలు జరిపేలా ఏర్పాటు చేయాలని సూచిం చారు.



మన వేడుకలు, ఉత్స వాల్లో పర్యావరణహిత వస్తువులను వాడటం మేలు. వినాయక చవితి వేడుకల్లో మట్టి గణపతిని పూజిస్తే పర్యావరణానికి ప్రయోజనం కలుగుతుంది ప్లాస్టిక్ వస్తువుల వినియోగం తగ్గేలా ప్రజలకు అవగాహన కల్పించాని అన్నారు. దేవాలయాల్లో ప్రసాదాన్ని బటర్ పేపర్‌తో చేసిన కవర్లలో ఇవ్వడం సరికాదు. ప్రసాదాల పంపిణీకి ప్లాస్టిక్ కవర్లను కాకుండా తాటాకు బుట్టలు, ఆకుల దొన్నెలు వాడాలి. ఈ తరహా ప్రయోగం పిఠాపురం ఆలయాల నుంచే మొదలుపెట్టాలని అధికారులకు పవన్ కల్యాణ్ సూచించారు. వినాయక చవితి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు కీలక సూచన చేశారు. పర్యావరణ హితంగా వినాయక చవితి నిర్వహించు కోవాలని ఆయన పిలుపుని చ్చారు. వినాయక చవితిని మట్టి వినాయకులే పూజించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు.

ప్లాస్టిక్ వస్తువుల వినియోగం తగ్గించేలా అవగాహన కల్పించాలని కోరారు. కాగా వినాయక చవిత సమీపిస్తోంది. సెప్టెంబర్ 7న పండుగ జరగనుంది. తెలుగు రాష్ట్రాలతో దేశవ్యాప్తంగా ఈ పండుగ వేడుకలు ఏవిధంగా జరుగుతాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

# యుద్ధప్రాతిపదికన స్కిల్ యూనివర్సిటీ

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్నం గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో స్కిల్ డెవెలప్మెంట్ పై సమావేశమయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై అధికారులతో పాటు ప్రముఖుల అభిప్రాయాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ప్రాంగణంలోనే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అటు ఐటీ కంపెనీలతో పాటు ఇటు పరిశ్రమలన్నింటికీ అందుబాటులో ఉన్నందున ఈ సిటీ ప్రాంగణంలో వర్సిటీ ఏర్పాటుకు ఉన్న అవకాశాలు పరిశీలి చాలని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఐ.ఎస్.బీ తరహాలో ఒక బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉంటుందని చర్చ జరిగింది. అప్పటివరకు ఈ సమావేశానికి హాజరైన ప్రతినిధులందరినీ తాత్కాలిక బోర్డుగా భావించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. స్కిల్ యూనివర్సిటీలో ఏమేం కోర్సులుండాలి, ఎలాంటి పాఠ్యాంశాలు ఉండాలి.. పరిశ్రమల అవసరాలు తెలుసుకొని, వాటికి అనుగుణంగా యువతకు ఉద్యోగ అవకాశాలు ఉండేందుకు ఏయే నైపుణ్యాలపై కోర్సులు నిర్వహిం చాలనేది ముందుగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. అధునాతన పరిజ్ఞానం అందించేలా ఈ స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనేది తమ ప్రభుత్వ సంక ల్పమని చెప్పారు. ఆర్థికప రమైన అంశాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో, కరిక్యులమ్, కోర్సులకు సంబంధించి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో చర్చించాలని చెప్పారు. ÷ుర్ణీత గడువు పెట్టుకొని ప్రతిపాదనలు రూపొంది చాలని, కేవలం 15 రోజుల వ్యవధి ఉన్నందున ప్రతీ అయిదు రోజులకోసారి సమావేశం కావాలని సీఎం వారికి దిశా నిర్దేశర చేశారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వా మ్యంతో ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలా.. ప్రభుత్వమే ఈ బాధ్యతలను చేపట్టాలా... మరేదైనా విధానం అనుసరించాలా.. అనేది కూడా పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ÷ఔనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు, ప్రాజెక్టు రిపోర్టులన్నీ తయారు చేసేందుకు ఆ రంగంలో నిపుణులైన ఒక కన్సల్టెంట్ ను నియమించుక ోవాలని సీఎం చెప్పారు. యూనివర్సిటీ వ్యవహారాలకు పరిశ్రమల శాఖ నోడల్ డిపార్టుమెంట్ గా వ్యవహరిస్తుందన్నారు. ఐటీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, డాక్టర్ రెడ్డిస్ ల్యాబ్ ఛైర్మన్ సతీష్ రెడ్డి, భారత్ బయోటెక్ హరి ప్రసాద్, క్రెడాయ్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి, ఐ ల్యాబ్స్ శ్రీనిరాజు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మావేశానికి ముందు ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో నిర్మిస్తున్న కన్వెన్షన్ సెంటర్ ను ముఖ్యమంత్రి పరిశీలించారు.



దాదాపు ఇరవై నిమిషాల పాటు కలియ తిరిగి అందులో ఉండే సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడే కాలేజీ సిబ్బందితో కలిసి గ్రూప్ ఫొటో దిగారు.

## పీర్‌ఆదిగూడ నిర్మాణాల కూల్చివేత అక్రమం


(మొదటి పేజీ తరువాయి)

మీ కాంగ్రెస్ ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేసిన ప్లాట్లలో నిర్మించుకుంటున్న ప్రజల ఇండ్లను మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఏమి ఆశించి ఈరోజు కూలగొట్టించాడో ఒకసారి విచారణ చేయించండి. ప్రజా పాలనలో ప్రజలకు మద్దతుగా వెళ్లిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులతో నిర్బంధిస్తారా..? మీకు అన్నగా ప్రచారం చేసుకుంటూ సుధీర్ రెడ్డి మేడ్చల్ అసెంబ్లీ పరిధిలో చేస్తున్న అరాచకాలపై మీరు ఇంటెలిజెన్స్ నివేదిక తెప్పించుకోండి. లేదంటే ప్రజలు తిరగబడుతారు. మీ నిర్బంధాలు ప్రజాగ్రహాన్ని నిలువరించలేవు.అని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఈ ప్లాట్లను 2008లో నాటి సీఎం రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. కానీ మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అధికారులను వేధించి అమాయక ప్రజలు లక్షలు పోసి నిర్మించుకున్న ఇండ్లను ఈ రోజు కూలగొట్టించాడు అని కేటీఆర్ మండిపడ్డారు.

### ఎపి టెట్ కొత్త షెడ్యూల్ విడుదల

సంగతి తెలిసిందే. ఏపీ టెట్ ఫీజు చెల్లింపు గడువు జులై 16తో, దరఖాస్తు గడువు జులై 17తో ముగియాల్సి ఉంది. అయితే ఆగస్టు 3 వరకు ఫీజు చెల్లింపు, దరఖాస్తు గడువును పొడిగించారు. పరీక్ష ఫీజు కింద అభ్యర్థులు ఒక్కో పేపరుకు (పేపర్-1ఎ, పేపర్-1బి, పేపర్-2ఎ, పేపర్-2బి) రూ.750 వేర్వేరుగా చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తు సమయంలో అభ్యర్థులకు ఏమైనా సందేహాలుంటే హెల్ప్‌లైన్ నెంబర్లు: 9505619127, 9705655349, 8121947387, 8125046997 ద్వారా సంప్రదించవచ్చు. కొత్తగా ప్రకటించిన షెడ్యూలు ప్రకారం.. అక్టోబరు 3 నుంచి 20 వరకు టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు.

## షెడ్యూల్ ప్రకారమే తెలంగాణలో డీఎస్సీ పరీక్ష



హైదరాబాద్, షెడ్యూల్ ప్రకారమే తెలంగాణలో డీఎస్సీ పరీక్ష నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయి ంచింది. ప్రస్తుత నోటిఫికేషన్‌ను రద్దు చేసి మరిన్ని పోస్టులను జత చేసి మెగా డీఎస్సీ నిర్వహించాలన్న డిమాండ్ తోపాటు ఎగ్జామ్‌ను కొంతకాలంపాటు వాయిదా వేయాలన్న డిమాండ్లను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదు. దీంతో..షెడ్యూల్ ప్రకారం ఈ నెల 11వ తేదీ నుంచి డీఎస్సీ హాల్ టికెట్లు వెబ్‌సైట్‌లో అందుబాబులో ఉంచ నుంది విద్యాశాఖ. జులై 18వ తేదీ నుంచి ఆగష్టు 5వ తేదీ దాకా పరీక్షలు జరగనున్నాయి.టెట్‌కు, డీఎస్సీకి భిన్నమైన సిలబస్ ఉండటంతో చదవడానికి సమయం సరిపోవడం లేదని పలువురు అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే.. ఎస్సీని 3 నెలల పాటు వాయిదా వేయాలని, అక్టోబర్‌లో 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాలని రాజకీయ పార్టీల యువజన, విద్యార్థి అనుబంధ సంఘాలు ఆందోళన సైతం చేపట్టాయి.

## విజయవాడలో కిడ్నీ రాకెట్ కలకలం

ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళ్తే.. గుంటూరుకు చెందిన గార్లపాటి మధుబాబు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. అతనికి విజయవాడకు చెందిన బాషా అనే వ్యక్తి సోషల్‌మీడియాలో పరిచయమయ్యాడు. మధుబాబు అవసరాన్ని ఆసరాగా చేసుకున్న బాషా.. కిడ్నీ దానం చేస్తే రూ.30 లక్షలు ఇప్పిస్తానని నమ్మబలికాడు. 30 లక్షల డబ్బు వస్తే తన సమస్యలు అన్నీ తీరుతాయని ఆశపడిన మధుబాబు కిడ్నీ విక్రయానికి ఒప్పుకున్నాడు. మధుబాబు ఒప్పుకోవడంతో ఈ నెల మొదటి వారంలో విజయవాడలోని విజయ హాస్పిటల్‌కు తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి కిడ్నీ తీసుకున్నారు. ఆపరేషన్ తర్వాత మధు బాబుకు 30 లక్షలు ఇవ్వాల్సి ఉండగా.. కేవలం 1.10 లక్షలు మాత్రమే బాషా ఇచ్చాడు. మిగిలిన డబ్బులు అడిగేసరికి బాషా తన నిజస్వరూపం బయటపెట్టాడు. స్నేహితుడిలా కిడ్నీ దానం చేసినట్లు సంతకం చేశావని మధుబాబుకు తెలిపాడు. కాబట్టి నీకు మిగిలిన డబ్బు ఇవ్వాల్సిన అవసరం లేదంటూ బెదిరించాడు. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. డాక్టర్ శరత్‌బాబు, మధ్యవర్తి బాషాపై గుంటూరు జిల్లా ఎస్పీకి ఫిర్యాదుచేశాడు.

## కాంగ్రెస్‌లో వైఎస్‌ఆర్‌కు కష్టాలు..



హైదరాబాద్, రాజకీ యాల్లో జెమ్ ఆఫ్ ది పర్సనాలిటీ ఇన్ ది పాలిటిక్స్ దివంగత మాజీ సీఎం డా. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని, అయితే ఆయనకు ఆ గుర్తింపు ఊరికే రాలేదని అన్నారు సీపీఐ నారాయణ.సోమవారం (జులై 8న) వైఎస్ఆర్ జయంతి సభలో పాల్గొన్న నారాయణ.. వైఎస్సార్ రాజకీయ జీవితంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ పార్టీలోనూ వైఎస్సార్‌ను చాలామంది ఇబ్బంది పెట్టారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు కూడా ఆయనకు ఆ ఇబ్బందులు కొనసాగాయి. సొంత పార్టీ, బయటి పార్టీల నుంచి రాజశేఖర్‌రెడ్డి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కానీ, ఆ కష్టాలు ఎదుర్కొని నిలపడ్డారు కాబట్టే 'జెమ్ ఆఫ్ ది పర్సనాలిటీ ఇన్ ది పాలిటిక్స్' అయ్యారు" అని నారాయణ అన్నారు.

# హొూమ్ శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత అధ్యక్షతన రాష్ట్ర విపత్తులు న్విహణ మరియు అగ్నిమాపక శాఖ పై పూర్తిస్థాయి సమీక్ష సమావేశం



విశాఖపట్నం :- జనవాహిని న్యూస్ ఇంచార్జ్ :- జులై 8
హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ మరియు డీ.జీ ఫైర్ గా పూర్తి అదనపు భాద్యతలు నిర్వహిస్తున్న శంక బత్ర బాక్షి ఐ.పీ.స్ మరియు ఫైర్ శాఖ అదనపు సంచాలకులు, ఫైర్ అధికారులు పాల్గున్నారు.
ముఖ్యంగా అగ్నిమాపక శాఖ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన,అగ్నిమాపక వాహనాలు గురించి చర్చించడం మరియు భవనాల నిర్మాణానికి తగిన వనరులు సమకూర్చుకొనుట గురించి చర్చించడం జరిగినది.
ఇందులో భాగంగా 15వ ఆర్థిక సంఘం " అగ్నిమాపక సేవల ఆధునికీకరణ" క్రింద వచ్చే నిధులను సక్రమంగా వినియోగించుకొనుటకు తగిన ప్రణాళిక రూపొందించుకొని, పూర్తిగా ఖర్చు పెట్టేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులను హొూమ్ శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత ఆదేశించడమైనది. ప్రభుత్వం అత్యవసర పనులకు అవసరమైన నిధులు సమకూర్చి అగ్నిమాపక శాఖ తక్షణ అవసరాలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడమైనది.రాబోవు 5 సంవత్సరాల్లో అగ్నిమాపక శాఖ ఆధునీకరణ పరికరాలు మరియు వసతులతో ఒక దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించుకొని ఎటువంటి విపత్తులు, అగ్నిప్రమాదాలు, తుపాన్లు, వరదలు, రోడ్స్ రైల్ ప్రమాదాలను పూర్తి స్థాయిలో ఎదుర్కొనేందుకు సమాయత్తం అయ్యేలా ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుంది.

# టీచర్ అనే పదంలో తెలియని శక్తి ఉంది

**–హొూం మంత్రి వంగలపూడి అనిత**



విశాఖపట్నం :- జనవాహిని న్యూస్ ఇంచార్జ్ జులై 8 అనకాపల్లి సత్యాస్ లక్ష్మి గ్రాండ్ ఫంక్షన్ హాల్లో పి ఆర్ టి యు అధ్వర్యంలో జరిగిన ప్రతిభకు పట్టాభిషేకం కార్యక్రమానికిముఖ్య అతిథిగా రాష్ట్ర హొూం మంత్రి వంగలపూడి అనిత హజరయ్యారు.ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను మంత్రి సన్మానించారు. టీచర్ అనే పదంలో తెలియని శక్తి ఉందని హొూం మంత్రి అనిత అన్నారు.మహొూన్నతమైన వృత్తి- ఉపాద్యాయవృత్తి అన్నారు. గత ఐదు సంవత్సరాలగా టీచర్స్ పోరాటం చేసారని,ఉపాద్యాయుల పోరాటంలో న్యాయం ఉందన్నారు.పాఠశాలలో ఉపాద్యాయులు పాఠాలు చెప్పకుండా కంకర,సిమ్మెంట్ కు ఫోటోలు తీసుకుంటే-ఉత్తమ ఫలితాలు ఎలా వస్తాయన్నారు.రాష్ట్రంలో ట్రిబుల్ ఇంజిన్ సర్కార్ ఉందన్నారు. చంద్రబాబు నన్ను తండ్రిలాగ ప్రోత్సహించారని చెప్పారు.అనంతరం మంత్రిని సన్మానించిన ఉపాద్యాయులు. కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ,మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందు పాల్గొన్నారు.

# యువకులు శ్రమదానంతో రహదారి బాగు

**- కలిగొట్ల వంతెన పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి**



విశాఖపట్నం - : జనవాహిని న్యూస్ ఇంచార్జ్ :- జులై 9 మండలంలోని కలిగొట్ల గ్రామం సమీపంలో శారద నదిపై వంతెన నిర్మించి సుమారు ఆరు సంవత్సరాల గడుస్తున్నప్పటికీ ఇరువైపులా అప్రోచ్ రోడ్డు వేయకపోవడంతో మాడుగుల నియోజకవర్గ ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.ఇటు నుంచి వైజాగ్ వెళ్లాలన్న అటు నుంచి మాడుగుల రావాలన్న అతి తక్కువ దూరం, అలాగే ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది ఉండకపోవడంతో ఈ రహదారి పై మాడుగుల నియోజకవర్గంలోని మాడుగుల,చీడకాడ,కె. కోటపాడు,దేవరాపల్లి మండలాలు గ్రామాల్లో ప్రజలకు ఈ రహదారి ప్రధానం. ఈ రహదారిలో ఎక్కువగా ప్రయాణికులు ప్రయాణించడం వలన కలిగొట్ల శారదానదిపై బ్రిడ్జి కోట్ల రూపాయాలతో నిర్మించినప్పటికీ ఈ బ్రిడ్జికి ఇరువైపులా రహదారి వెయ్యిక పోవటంతో తాత్కాలికంగా కలిగొట్ల యువకులు ఇరువైపులా మట్టి వేసి కాస్తా వాహనాలు రాకపోకలు అనుకూలంగా చేశారు .అయనప్పటికి వర్షాలు పడినప్పుడు వేసిన మట్టి కొట్టుపోతుంది. అలా కొట్టు పోయినప్పుడు వాహనదారులు తమ వాహనాలు అదుపుతప్పి ఎంతో మంది పడిపోవటంతో అనేక ప్రమాదాలు జరిగాయి. ఇది గమనించిన కలిగొట్ల యువకులు ఆదివారం సూమారు 15 వేలు రూపాయలు యువకులు సొంత ఖర్చుతో క్రషర్ మట్టి వేసి శ్రమదానం చేశారు .గత ప్రభుత్వంలోనైనా ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చింది కనుక ఇప్పటికైనా ఈ బ్రిడ్జికి ఇరువైపులా రహదారి పూర్తి చేసి ఈ రహదారిపై ప్రయాణించే ప్రజలు అధికారులను,ప్రజా ప్రతినిధులను కోరారు.

# రైల్వే కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో రూ.300 కోట్లు గోల్ మాల్

**-ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్.సి. సాహు ఆరోపణ**
**- సిబిఐ, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్కు ఫిర్యాదు, విచారణ కొనసాగింపు**
**- ఈ నెల 24,25 తేదీల్లో రైల్వే.అర్బన్ బ్యాంక్ ఎన్నికలు.**
**- రైల్వే ఉద్యోగులు విజయానికి సహకరించండి**




విశాఖ పట్నం:- జనవాహిని న్యూస్ ఇంచార్జ్ :- జులై 8 రైల్వే కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో 300 కోట్ల రూపాయలు పైగా షేర్ హొల్డర్ల డిపాజిట్ సొమ్ము గోల్మాల్ జరిగిందని, షేర్ హొల్డర్లకు ఇవ్వవలసిన 100 కోట్లకు పైబడి డివిడెండులు చెల్లించలేదని, ప్రస్తుతం ఉన్న బ్యాంకు డైరెక్టర్లు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని దీనిపై సిబిఐ, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ కు ఫిర్యాదు చేసామని, కేంద్ర ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకొని దోషుల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్.సి. సాహు డిమాండ్ చేశారు. దొండపర్తిలో రైల్వే డిఆర్ఎం ఆఫీస్ వెనుక గల యూనియన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన విమర్శిస్తూ గత 10 సంవత్సరాల నుంచి రైల్వే అర్బన్ బ్యాంకు కార్యవర్గం ఎన్నికలు నిర్వహించలేదని, ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించవలసిన ఎన్నికలను వాయిదా వేస్తూ ప్రస్తుత బ్యాంక్ కార్యవర్గం దొంగ నాటకాలు ఆడుతుందన్నారు. రైల్వే అర్బన్ బ్యాంకు నియమ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమ, అవినీతి వ్యవహారాలు కొనసాగిస్తూ ప్రస్తుత బ్యాంకు డైరెక్టర్లు వందల కోట్ల రూపాయలు స్కాంకు పాల్పడ్డారని ఆరోపించారు. షేర్ హొల్డర్లు అయినా రైల్వే ఉద్యోగులు భవిష్యత్తు కుటుంబ అవసరాల కోసం రైల్వే అర్బన్ బ్యాంకులో పొదుపుగా దాచుకున్న వందల కోట్లాది రూపాయల డిపాజిట్లు మాయం చేశారని, వాటికి లెక్క పక్కా లేదని విమర్శించారు. పెద్ద ఎత్తున జరిగిన ఆర్థిక స్కాం దీనిపై విచారించి నీగ్గు తేల్చాలని సిబిఐకి, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్కు ఫిర్యాదు చేశామని తెలిపారు. ప్రస్తుతం విచారణ కొనసాగుతుందన్నారు. ఈస్ట్ కోస్ట్, సౌత్ సెంట్రల్, సౌత్ ఈస్ట్ విభాగాలకు చెందిన రైల్వే ఉద్యోగులు ఈ బ్యాంకు బ్రాంచ్లో షేర్ హొల్డర్లు గా చేరి వందల కోట్ల రూపాయలు డిపాజిట్ల రూపంలో తమ కుటుంబ అవసరాల కోసం భద్రపరుచుకున్నారని ఆ సొమ్మును సరైన లెక్కలు చూపకుండా బ్యాంకు డైరెక్టర్లు వందల కోట్లాది రూపాయల అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు.100 కోట్ల డివిడెండు అక్రమాలు, 73 కోట్ల రూపాయల రిజర్వ్ ఫండ్ నిధులు కనబడడం లేదని ఆరోపించారు. రైల్వే జనరల్ మేనేజర్కు ఫిర్యాదు ఇచ్చినప్పటికీఇంతవరకు అతిగతి లేదన్నారు.అర్బన్ బ్యాంక్ పరిరక్షించుకోవాల్సిన బాధ్యత రైల్వే ఉద్యోగులపై ఉందన్నారు. రాబోయే అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో ఱల్వే శ్రామిక కాంగ్రెస్ గెలిపించాలని పిలుపునిచ్చారు. రైల్వే అర్బన్ బ్యాంకు కు సంబంధించి రికార్డులు ఇప్పటివరకు వరకు కంప్యూటర్లో శాస్త్రీయంగా నమోదు చేయకుండా పాత పద్ధతిలోనే పుస్తకాల్లో రాస్తూ అవకతవకలు చేస్తూ భారీ అవినీతికి బ్యాంకు డైరెక్టర్లు పూనుకున్నారని తెలియజేశారు. బ్యాంకు ఖాతాదారుల పాస్ బుక్కులు అప్డేట్ చేయలేదన్నారు. ఎవరి అకౌంట్లో ఎంత సొమ్ము ఉంది కూడా తెలియ లేకపోవడం వల్ల బ్యాంకు ఖాతాదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. రైల్వే అర్బన్ బ్యాంకులో జరుగుతున్న అవినీతి అక్రమాల విషయంపై ప్రధానమంత్రి మోడీకి కూడా ఫిర్యాదు చేశామన్నారు. అవినీతికి పాల్పడిన డైరెక్టర్ పసాని బ్యాంకు డైరెక్టర్ పదవికి, బ్యాంకు షేర్ హొల్డర్ సభ్యత్వానికి రాజీనామా చేశారని తెలిపారు. అయితే ఆయన్ను వదిలి పెట్టేది లేదని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. రైల్వే జోన్లు విభజన చేసినట్టే అర్బన్ బ్యాంక్ కూడా విడగొట్టాలని ఆయన కోరారు.శ్రామిక కాంగ్రెస్ జోనల్ ప్రెసిడెంట్ జే.సంపత్ కుమార్ మాట్లాడుతూ, రైల్వే అర్బన్ బ్యాంక్ ఎన్నికల కోసం మొత్తం 84 నియోజకవర్గాల్లో డైరెక్టర్స్ ఎన్నికలు జరుగుతాయని, ఈ ఎన్నికల్లో బ్యాంకు అవినీతిపరులను ఓడించడానికి రైల్వేలోని ఉద్యోగ కార్మిక సంఘాలు అన్ని ఐక్యమత్యంతో ముందుకొస్తున్నాయని తెలిపారు. ఉద్యోగులకు రాయితీలు ఇవ్వకుండా నిధులు పక్క దారి జరిగిన వ్యవహారంపై పోరాటం చేస్తున్నామన్నారు. జనరల్ బాడి సమావేశం పెట్టాలన్నారు. రైల్వే బ్యాంకులో ఉద్యోగుల నియామకాల్లో కూడా అక్రమాలు జరిగాయన్నారు. లక్షల రూపాయలకు పోస్టులు అమ్ముకున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో శ్రామిక కాంగ్రెస్ గెలిస్తే రైల్వే అర్బన్ బ్యాంక్ను విజయవంతంగా నడుపుతామన్నారు. అకౌంట్స్ జవాబుదారీ తనం లేదన్నారు. ఇక్కడ 21 మంది డైరెక్టర్స్ లో 19 మంది రిటైర్ అయిన వారు వున్నారని, వారు కూడా బ్యాంకు డైరెక్టర్లుగా అక్రమంగా కొనసాగుతున్నారని ఆరోపించారు.ఈ నెల 24,25 తేదీల్లో ఎన్నికలు జరుగుతాయని, రైల్వే అర్బన్ బ్యాంక్ పరిధిలో 1.73 లక్షల మంది ఓటర్లు వున్నారని తెలిపారు. బార్ కౌన్సిల్ అధ్యక్షుడు ఎం.డి. జియా మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో శ్రామిక కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు. మీడియా సమావేశంలో యూనియన్ నాయకులు తమ్మినేని నరసింగరావు, మౌళి, వెంకట రావు, కోటేశ్వర రావు, ఎంపీ. పాపా రావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నూతన ఉపాధ్యాయులకు సన్మానం

పెద్దపల్లి:రామగిరి:(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్) రామగిరి మండలం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ఇటీవల బదిలీపై వచ్చిన నూతన ఉపాద్యాయులను తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఘనంగా సన్మానించారు.
విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆమె కోరారు. హెచ్.ఎం బి.శ్యామ్ (విలోచవరం), ఉపాద్యాయులు బి.తిరుపతి(బేగంపేట), డి.సమ్మయ్య (ఓడేడు), ఆర్. నదయ్య(పోతారం), కే. రాజమౌళి(ఎల్కలపల్లి) నుండి బదిలీపై రాగ,వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు కనకం స్వామి,ఏ.మురళయ్య,శ్రీకాంత్ పాల్గొన్నారు.



# పతి ఒక్కరూ మొక్కలను నాటాలి:ఆర్.జీ-3 జీ.ఎం




పెద్దపల్లి కోల్డ్ బెల్ట్ జనవాహిని ప్రతినిధి (మల్లేష్)- :జూలై 08:-ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని ఆర్.జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు అన్నారు.రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-1 ఉపరితల గని ఫేస్-2 భద్రకాళి ఆలయ ప్రాంగణములోసోమవారంమునిర్వహించిన వనమహొూత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్.జి-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు ముఖ్యఅతిథిగా పాల్గొని వనమహొూత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా భద్రకాళి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు, ఉద్యోగులు సుమారు 300 మొక్కలను నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ పర్యావరణాన్ని పరిరక్షించడానికి ఎన్నో పర్యావరణహిత కార్యక్రమాలు చేపట్టి, ఉద్యోగులచేత లక్షలాది మొక్కలను నాటించడం, వాటిని సంరక్షించడం జరుగుతుందని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా సుమారుగా 18 వేల మొక్కలను స్వయంగా నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ పురస్కారం అందుకున్న సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ మార్గదర్శకత్వంలో సింగరేణి వ్యాప్తంగా మొక్కలను నాటించి వనాలను సైతం పెంచుతున్నట్టు తెలిపారు. అంతేకాకుండా చెట్లను పెంచడం వలన కలిగే లాభాలను తెలియజేస్తూ, అవగాహన కల్పిస్తూ పరిసర గ్రామాల ప్రజలకు మొక్కలను పంపిణీ చేయించి నాటించడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ వీలయినన్ని మొక్కలు నాటుతూ, మన బంధుమిత్రులతో కూడా మొక్కలు నాటిస్తూ, పర్యవనాన్ని పరిరక్షించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సంవత్సరం సింగరేణిలోనే మొదటిసారిగా ఆర్.జి-3 ఏరియాలోని ఓ.సి-1 ఈ వనమహొూత్సవ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరం అన్నారు. అందుకు ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.రాధాకృష్ణ, అటవీ అధికారి బానోత్ కర్ణ లను అభినందించారు.
ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణ, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీఎం.రామచంద్రారెడ్డి, ఐఎన్టియుసి ప్రతినిధి గడ్డం తిరుపతి, అధికారుల సంఘం అధ్యక్షులు సి.హెచ్.వెంకటరమణ, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర బాబు, ఫారెస్ట్రీ డీజీఎం బానోత్ కర్ణ, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి లతోపాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పిఠాపురం, భీమవరం నియోజక వర్గాల్లో వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక

విశాఖపట్టణం -: జనవాహిని న్యూస్ ఇంచార్జ్:- జులై 9స్థానిక సంస్థలతోపాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆలోచన

రోజు రోజుకీ పెరుగుతున్న ఘన, ద్రవ వ్యర్థాల మూలంగా గ్రామాల్లో సైతం పర్యావరణ సమస్యలు, ఆరోగ్యపరమైన ఇబ్బందులు తీవ్రమవుతాయనీ.. శాస్త్రీయ విధానంతో వ్యర్థాల నిర్వహణ చేపట్టేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. ఇందుకు అనుగుణంగా స్థానిక సంస్థలతో కలసి స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు పని చేసే విధంగా ఒక కార్యాచరణ రూపొందించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులకు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యాచరణను ప్రత్యేక ప్రణాళిక ద్వారా పిఠాపురం, భీమవరం నియోజకవర్గాల్లో అమలులోకి తీసుకురావాలన్నారు. తమ గ్రామాలను స్వచ్ఛంగా ఉంచు కొనేం దుకు ప్రజలను చైతన్యవంతులను చేయడం తోపాటు, ఇంటి నుంచి వచ్చే వ్యర్థాలను పునర్వినియోగంలోకి తీసుకువచ్చే విధానాలను వారికి



తెలియచేయాలన్నారు. పర్యావరణంపై మక్కువ ఉన్నవారిని ఏకో వారియర్స్ గా ఎంపిక చేసుకొని ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని సూచించారు.

డంపింగ్ యార్డుల సమస్య నగరాలు, పట్టణాల్లోనే కాకుండా మేజర్ పంచాయతీల్లోనూ తలెత్తుతున్న విషయం ఇప్పటికే తన దృష్టికి వచ్చిందని పవన్ కళ్యాణ్ తెలిపారు. భీమవరం పట్టణానికి సంబంధించిన డంపింగ్ యార్డు సమస్య తీవ్రతను స్వయంగా చూసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అక్కడి అనారోగ్యకర పరిస్థితుల వల్ల పరిసర గ్రామాల వారూ ఇబ్బందిపడుతున్నారనీ, వ్యర్థాల నిర్వహణ, డంపింగ్ యార్డుల విషయంలో పంచాయతీరాజ్, పురపాలక శాఖలు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు. జల వనరులైన నది పరీవాహక ప్రాంతాలు, కాలువలు, చెరువుల వెంబడి చెత్త వేసే విధానాలను ఆపి వేయాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి సమావేశంలో అధికారులు ఈ విషయాన్ని ప్రస్తావించారనీ, జల కాలుష్యం ఏర్పడుతున్నందున జల వనరుల నదులు, కాలువలు, చెరువుల గట్లను చెత్త వేసే కేంద్రాలుగా మార్చవద్దనీ, అదే విధంగా ప్రజలు, వాణిజ్య సంస్థల వాళ్ళు అక్కడ వ్యర్థాలు వేయకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ అంశంపై ప్రత్యేకంగా చర్చించాలని పంచాయతీరాజ్, ఆర్.డబ్ల్యూ.ఎస్., అధికారులకు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం మంగళగిరిలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని ఎస్.ఎల్.ఆర్.ఎం. ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.శ్రీనివాసన్ కలిసి గ్రామాల్లో వ్యర్థాల నిర్వహణ, ప్రజలకు అవగాహన కార్యక్రమాల ఏర్పాటుపై ఒక నివేదికను అందచేశారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలి: ఆర్.జీ-3 జీ.ఎం



పెద్దపల్లి:రామగిరి:(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని ఆర్.జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఎన్.సుధాకర రావు అన్నారు.రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-1 ఉపరితల గని ఫేస్-2 భద్రకాళి ఆలయ ప్రాంగణములో సోమవారము నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్.జి-3 ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఎన్.సుధాకర రావు ముఖ్యఅతిథిగా పాల్గొని వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా భద్రకాళి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు, ఉద్యోగులు సుమారు 300 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ పర్యావరణాన్ని పరిరక్షిం చడానికి ఎన్నో పర్యావర ణహిత కార్యక్రమాలు చేపట్టి, ఉద్యోగులచేత లక్షలాది మొక్కలను నాటించడం, వాటిని సంరక్షించడం జరుగుతుందని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా సుమారుగా 18 వేల మొక్కలను స్వయంగా నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ పురస్కారం అందుకున్న సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్.బలరామ్ గారి మార్గదర్శకత్వంలో సింగరేణి వ్యాప్తంగా మొక్కలను నాటించి వనాలను సైతం పెంచుతున్నట్టు తెలిపారు. అంతేకాకుండా చెట్లను పెంచడం వలన కలిగే లాభాలను తెలియజేస్తూ, అవగాహన కల్పిస్తూ పరిసర గ్రామాల ప్రజలకు మొక్కలను పంపిణీ చేయించి నాటించడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ వీలయినన్ని మొక్కలు నాటుతూ, మన బంధుమిత్రులతో కూడా మొక్కలు నాటిస్తూ, పర్యవనాన్ని పరిరక్షించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సంవత్సరం సింగరేణిలోనే మొదటిసారిగా ఆర్.జి-3 ఏరియాలోని ఓ.సి-1 ఈ వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరం అన్నారు. అందుకు ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.రాధాకృష్ణ, అటవీ అధికారి బానోత్ కర్ణ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణ, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం. రామచంద్రారెడ్డి, ఐఎన్టియుసి ప్రతినిధి గడ్డం తిరుపతి, అధికారుల సంఘం అధ్యక్షులు సి.హెచ్ వెంకటరమణ, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర బాబు, ఫారెస్ట్రీ డీజీఎం బానోత్ కర్ణ, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి లతోపాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల బాధ్యత గాలికి వదిలీస్తే చూస్తూ ఊరుకోనె ప్రసక్తేలేదు ఎం ఎల్ ఏ మాక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్

**-రాజీవ్ హైవేను పరిశీలించి రహదారి భద్రత ప్రమాణాలు పాటించాలని హెచ్. కె. ఆర్. రోడ్ వేస్ వారికి ఆదేశాలు జారీ చేసిన ఎమ్ ఎల్ ఏ**
**- ఎ.న్టి.పి.సి. యాజమాన్యం రామగుండం ప్రాంత అభివృద్ధికి సహకరించాలి**



గోదావరిఖని జనవాహిని ప్రతినిధి (మల్లేష్ జులై08:- ఉత్తర తెలంగాణ జిల్లాలోనే అధిక వాహనాల రద్దీతో ఉండే హైదరాబాద్ టు రామగుండం ప్రధాన రాజీవ్ హైవే ను మాన్యశ్రీ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ పలువురు అధికారుల మధ్య పరిశీలించడం జరిగినది గత పాలకుల ప్రభుత్వంలో హెచ్ కె ఆర్ సంస్థ వారు ప్రజల ప్రయాణికుల ప్రాణాలను గాలి వదిలేసినట్లే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం లో వదిలేస్తే తప్పకుండా తగిన మూల్యం చెల్లించుకోవడం జరుగుతు% శీ%దని వారికి పలు సూచనలు చేయడం జరిగినది బసంత్ నగర్ నుండి గంగానగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు డివైడర్ మధ్యలో చెట్లు ఏర్పాటు చేయాలని సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయడమే కాకుండా రాత్రిపూట వెలుగు ప్రసరించేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రోడ్డుపై పేరుకుపోతున్న చెత్తాచెదారం వల్ల ద్విచక్ర వాహనదారుల కళ్ళల్లోకి దుమ్ముచేరి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని మళ్లీ ఇలాంటి పరిస్థితి కొనసాగితే ఉపేక్షించేది లేదని రోడ్డుపై జమ అవుతున్న చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తీసివేసి పరిశుభ్రంగా ఉంచాలని రామగుండం పరిసర ప్రాంతాలను క్లీన్ రామగుండం గా ఉంచేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అలాగే ప్రమాదాలు జరిగే చోట హోర్డింగులు ఏర్పాటు చేయాలని రాజీవ్ హైవేపై ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణమే స్పందించి వారిని చికిత్స నిమిత్తం హాస్పిటల్కు తీసుకు వెళ్లేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రోడ్లపై వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని పలు సందర్భాల్లో చెట్లు విరిగి పడుతున్న

సమయంలో వెంటనే రూట్ ను క్లియర్ చేయాలని తద్వారా ప్రయాణికులకు ప్రయాణ వెసులుబాటు లభిస్తుందని అదేవిధంగా బసంత నగర్ నుండి గోదావరిఖని గంగానగర్ బ్రిడ్జి వరకు రోడ్లకు ఇరువైపులా వనమహోత్సవములో భాగంగా మొక్కలు నాటి ప్రకృతి పచ్చదనానికి రమణీయతకు పాటుపడాలని ఈ సందర్భంగా హెచ్ కె ఆర్ రోడ్ వేస్ వారికి ఆదేశాలు జారీ చేయడం జరిగినది. అలాగే ఎన్టిపిసి అధికారులతో మాట్లాడుతూ ఎన్టిపిసి జ్యోతిభవన్ నుండి ఎఫ్ సీ ఐ గౌతమ్ నగర్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి రోడ్ల కిరువైపులా చెట్లను పెంచాలని రామగుండం ప్రాంత అభివృద్ధికి ఎన్ టీ పీ సీ యాజమాన్యంతో పాటు ఎఫ్సిఐ సింగరేణి జెన్కో వారు పూర్తిస్థాయిలో తమ వంతు సహాయ సహకారాలు అందించాలని మాట్లాడడం జరిగినది.

ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కమిషనర్ తాసిల్దార్, మరియు సిబ్బంది ఎన్టిపిసి అధికారులతో పాటు విద్యుత్ సిబ్బంది సంబంధిత ఆయా విభాగాల అధికారులు మున్సిపల్ సిబ్బంది పోలీసు శాఖ కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లు ప్రముఖ నాయకులు ఆయా విభాగాల అధ్యక్షులు తదితరులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎలమంచిలి ఎమ్మెల్యే



విశాఖపట్నం-: జనవాహిని న్యూస్ ఇంచార్జ్:- జులై 9 రాంబిల్లి మండలం కొప్పుగుంటపాలెంకి చెందిన బాలికను హత్య చేసిన హంతకుడికి ఉరిశిక్ష వేయాలని బాధిత కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హంతకుడిని పట్టుకుని కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు.

## నూతన రెస్క్యూ జీఎం కు సన్మానం




పెద్దపల్లి:రామగిరి:(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్) రామగుండం రీజియన్ రెస్క్యూ జనరల్ మేనేజర్(జీఎం) గా బాధ్యతలు చేపట్టిన కాంరెడ్డి.శ్రీనివాస్ రెడ్డిని ఐ ఎన్ టి యు సి నాయకులు బత్తుల రమేష్ (ఆక్టివ్ రెస్క్యూ ట్రెండ్ పర్సన్) సోమవారం ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామగుండం రిస్క్ స్టేషన్ సూపరింటెండెంట్ బింగి.మాధవరావు, ఇన్స్ట్రక్టర్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గీతం విశ్వవిద్యాలయంలో అరకు కాఫీ రుచులు



విశాఖపట్నం:- జనవాహిని న్యూస్ ఇంచార్జ్ :- జులై 8ప్రపంచం మెచ్చిన, ఇటీవల దేశ ప్రధాని ప్రశంసలు అందుకున్న అరకు కాఫీ రుచులు ఇకపై గీతం సందర్శించే తల్లితండ్రులు, ప్రముఖులకు అందుబాటులోకి రానున్నాన్ను. గిరిజన సహకార సంస్థ మార్గదర్శకంలో అరకు కాఫీ విక్రయ కేంద్రాన్ని గీతం అధ్యక్షుడు, విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్.శ్రీభరత్ సోమవారం ప్రారంభించారు. అంతర్జాయంగా గుర్తింపు పొందిన అరకు కాఫీ గీతం లో కాలు మ్మోపడం ఆనందం కలిగించిందన్నారు. ఎరువులు ఉపయ్యోగించకుండా అల్లూరి జిల్లాలో ఆర్గానిక్ కాఫీని సాగుచేస్తున్న గిరిజనులు ఆంధ్రప్రదేశ్ కు విశ్వవ్యాప్త గుర్తింపు తెచ్చారని ప్రశంసించారు. అరకు కాఫీ ప్రధాన్యతను నరేంద్ర మోథీ ఈ మధ్యనే మనకి బాత్ లో చెప్పడంతో పాటుగా, ప్రతి ఒక్కరు ఒక సారి రుచి చూడాలని చెప్పడం, అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహితం మోథీతో కలిసి అరకు కాఫీ తాగేందుకు సిద్ధమంటూ చెప్పారని గుర్తు చేశారు. టిడిపి ప్రభుత్వ హాయాంలో ఈ కాఫీని జీసిసిలో ప్రమోట్ చేశామన్నారు. గీతం యూనివర్శిటిలో సైతం దీనిని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. వీటితో పాటుగా. జీసిసి సహాజ ఉత్పత్తులు కూడ అందుబాటులో ఉంచడాన్ని అభినందించారు.కార్యక్రమంలో జిసిసి మేనేజింగ్ డైరక్టర్ జి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి మండలంలోని పలు ఎరువులు పురుగు మందులు దుకాణాలు తనఖి




పెద్దపల్లి:రామగిరి:(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)రికార్డులో ఉన్న స్టాక్, గోదాములో ఉన్న సరుకులను సక్రమంగా ఉన్నాయా? లేదా? అని వరిశీలించారు. అధిక ధరలకు ఎరువులు, పురుగు మందులు, విత్తన విక్రయించినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎరువులు, పురుగు మందులు, విత్తన నాణ్యతపై అనుమానాలు ఉన్న వాటిని నమూనాలను సేకరించి, ప్రయోగశాలలకు పంపి పరీక్షలు చేయించడం జరుగుతుందన్నారు. ఫలితాల్లో నాణ్యత లేదని తేలితే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎట్టి పరిస్థితుల్లో అనుమతిలేని ఎరువులు, మందులు అమ్మకూడదన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అమ్ముకోవాలన్నారు. అధిక ధరలకు అమ్మకూడదన్నారు. అనుమతిలేని ఎరువులు అమ్మినా, అధిక ధరలకు అంటగట్టిన చర్యలు తప్పవని అయన హెచ్చరించారు.